హైదరాబాద్ వార్త

# విద్యుదీకరణకు పెద్దపీట

**కామారెడ్డి, మనోహరాబాద్ స్టేషన్ల మధ్య 67 కిలోమీటర్ల విద్యుద్దీకరణ పనులను పూర్తి చేసిన దక్షిణ మధ్యరైల్వే**



పూర్తి అయిన విద్యుద్దీకరణ పనులు

మెట్టుగూడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త: విషన్ విద్యుదీకరణకు పెద్ద పీట వేస్తూన్న దక్షిణ మధ్యరైల్వే తన నెట్ వర్క్‌లో యుద్ద ప్రాతిపదికన రైలు మార్గాలను విద్యుదీకరిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న బ్రాడ్ గేజ్ నెట్ వర్క్‌లో మిగిల విద్యుదీకరించిన రైల్వే లైన్‌లను వీలైనంత త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా కామారెడ్డి... మనోహరాబాద్ సెక్షన్లలో మధ్య 67 కిలోమీటర్ల విద్యుద్దీకరణ పనులను దక్షిణ మధ్యరైల్వే పూర్తి చేసింది. తెలంగాణలో ఈ ప్రాజెక్టు యొక్క నిడిది ధర్మాబాద్... కర్నూల్ సిటి (మనోహరాబాద్.. మహబూబ్‌నగర్ మినహా) మధ్య సుమారు 310కి.మీ కాగా ఇందుకు సంభందించి గతంలో నిజామాబాద్, జాన్కంపేట్, బోదన్ మధ్య 26 కి.మీల సెక్షన్‌లో విద్యుదీకరణ మార్చి 2022లో పూర్తియింది. ప్రస్తుతం మనోరాహరాబాద్, కామారెడ్డి మధ్య 67 కి.మీల మేర విద్యుదీకరణ పనులు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ విద్యుదీకరణ పనులను నిబద్దత, అంకితభావంతో నిర్వహించి నందుకు సిబ్బంది, ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్ అధికారులను జీఎం అభినందించారు. మన్మాడ్... ముద్దేడ్... ధోన్ విద్యుదీకరన్ ప్రాజెక్టు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నట్లు జీఎం వెల్లడించారు.

## గొప్ప రచయిత బ్నిం : తనికెళ్ళ భరణి

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: గొప్ప రచయిత బ్నిం అని ప్రముఖ సినీనటులు, రచయిత, దర్శకులు తనికెళ్ల భరణి అన్నారు. ఎంవిఆర్.ఫౌండేషన్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, కార్టూనిస్ట్, హంస అవార్డుగ్రహీత, కళారత్న బ్నిం రచించిన 'బ్నిం కార్టూన్లు' పుస్తకా విష్కరణ సభ గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో ఫౌండేషన్ అధినేత మట్టిగుంట వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.

## విద్యుత్ షాక్‌తో జలమండలి ఉద్యోగి మృతి



నవీన్‌కుమార్(ఫైల్ ఫోటో)

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: విద్యుత్ శాఖ కారణంగా జలమండలి ఉద్యోగి మృతి చెందాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జలమండలిలో విధులు నిర్వహించే ఎస్.నవీన్ కుమార్ శుక్రవారం సాయంత్రం సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని జలమండలి కార్యాలయం వద్ద వాటర్‌ట్యాంక్ వద్ద మోటారు రిపేర్ చేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలింది. దీంతో అతని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే నవీన్‌కుమార్ మృతి చెందాడు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# గజ.. గజ!

**నగరంలో పడిపోయిన రాత్రి ఉష్ణోగ్రతలు**

**18 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు**

**చలికి వణికిపోతున్న సిటీజనులు**

**పెరుగుతున్న అస్తమా, నిమోనియా కేసులు**

**నైట్ షెల్టర్లు లేక విలవిల**

**ఉన్నవాటిలో సదుపాయల కొరత**



హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త : నగరంలో చలి వణికిస్తోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలులతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారనం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువ నమోదవుతుండటంతో సిటీజనులు చలితో గజగజ వణికిపోతున్నారు. శుక్రరం తెల్లవారు జామున రాజేంద్రనగర్‌లో కనిష్టంగా 18 డిగ్రీలు నమోదైంది. ఈ చలి తీవ్రత సిటిజన్లపై ప్రతాపాన్ని చూపే ప్రమాదం లేకపోలేదు. మరో వైపు చర్మ సంబంధ సమస్యలతో సిటీజనులు ఇబ్బంది పడుతున్నారు. కాళ్లు, చేతులు, ముఖం, పెదాలపై పగుళ్లు ఏర్పడుతుండగా.. ఇప్పటికే శ్వాససంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆస్తమా బాధితులు మరింత ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నారులు దగ్గు, జలుబుతో బాధపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. నగరంలో పాటు తెలంగాణ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రివేళల్లో భయటకు రాకుండా ఉండటం మంచిదని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.రోజురోజుకూ పెరుగుతున్న చలితో నగరం వణికిపోతోంది. రాత్రివేళల్లో చలి మరింత తీవ్రమై ప్రజలు అల్లాడుతున్నారు. ఇళ్లలోని వారే దుప్పటి నిండాకపు ్పకుంటే తప్ప నిద్రపోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో నగరంలో నిలువ నీడలేని వారు సరైన షెల్టర్ లేక నానా యాత న పడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ..ఆస్పత్రుల ఆవరణల్లో రోడ్ల వెంబ డి ఫుట్‌పాత్‌లపైన దుకాణాల షట్టర్ల పక్కన, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వాటి పరిసరాల్లో నిద్రలేని రాత్రులు గడుపుతున్న వారెందరో ఉన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు దాదాపు 50వేల జనాభాకు ఒక నైట్ షెల్ట ర్ ఉండాలి. ఆ లెక్కన దాదాపు కోటి జనాభా ఉన్న గ్రేటర్ నగరంలో 200 నైట్ షెల్టర్లుండాలి. నగరంలో జిహెచ్ఎంసి సహకారంతో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న సుమారు 12 నైట్ షెల్టర్లున్నాయి. ఆయా ఆస్పత్రుల ఆవరణలో మరో ఆరున్నాయి. ఉన్నవాటిల్లోనూ కొన్ని మెరుగ్గా ఉన్నప్పటికీ మిగతావి సదుపాయాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో వాటిల్లో ఉండేందుకు వెనుకాడుతున్నారు.

## ఎసిబి వలలో జీడిమెట్ల విద్యుత్ కార్యాలయం ఆర్టిజన్



లంచంగా తీసుకున్న డబ్బును స్వాధీనం చేసుకున్న అధికారులు

జీడిమెట్ల, అక్టోబర్ 28 ప్రభాత వార్త: విద్యుత్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్టిజన్ శివచందర్‌రెడ్డి రూ.5వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళితే.. గాజులరామారం నివాసి వెంకటేశ్వర్లు తన పాత కమర్షియల్ ఎలక్ట్రికల్ మీటరు ఉపయోగంలో లేదని, మీటరును డిస్మెల్టింగ్ చేసి తాను గతంలో కట్టిన 58వేల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి ందిగా విద్యుత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. అదే విద్యుత్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్టిజన్ శివచందర్‌రెడ్డి ఫైల్‌ను పరిశీలించి క్లియర్ చేయడానికి రూ.5వేలు లంచం ఇవ్వాలని వెంకటేశ్వర్లును డిమాండ్ చేశాడు. తాను డిపాజిట్ చేసిన డబ్బును తీసుకోవడానికి 5వేలు లంచం ఎందుకు ఇవ్వాలని వెంకటేశ్వర్లు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. రంగారెడ్డి జోన్ డీఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ కార్యాలయంలో శివచందర్ రెడ్డిని ట్రాప్ చేసి 5వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు శివచందర్‌రెడ్డిని విచారణ చేసి అనంతరం జైలుకు పంపుతామని డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబి అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో సమృద్ధి

**కేంద్ర మంత్రి పియూష్ గోయల్**



కాచిగూడ బద్రుకా కామర్స్ కళాశాలలో హరిప్రసాద్‌జీ బద్రుకా స్మారక ఉపన్యాసం చేస్తున్న కేంద్ర మంత్రి పియూష్ గోయల్

హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త : దేశం రక్షణ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడమే కాకుండా, ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. శుక్రవారం కాచిగూడ బద్రుకా కామర్స్ కళాశాలలో ఆయన హరిప్రసాద్‌జీ బద్రుకా స్మారక ఉపన్యాసం చేశారు. దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్స వా నాటికి భారత్‌ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాల్సి న బాధ్యత మనపై ఉందని తెలిపారు. దేశ యువత ప్రపంచ సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు. ఆంకురాలు, పరిశోధనలు దేశాభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. యువత ఆలోచనలో మార్పు రావాలని, ఆత్మనిర్భరత పెరగాలన్నారు. అత్యుత్తమ సాంకేతికతను అందిపుచ్చుకుని దేశం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచేలా సమిష్టి కృషి చేయాలన్నారు.బద్రుకా విద్యాసంస్థ చైర్మన్ లక్ష్మీనివాస్‌శర్మ, కార్యదర్శి శ్రీకిషన్‌బద్రుకా, సంయుక్త కార్యదర్శి రవి బద్రుకా, డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ అభిరామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, తనిఖీలలో హవాల వ్యాపారి రామ్ వద్ద సుమారు 48లక్షల50వేల నగదుపట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను వెస్ట్‌జోన్‌టాస్క్‌ఫోర్స్ పోలీసులు బేగంబజార్ పోలీసులకు అప్పగించి, డబ్బును కోర్టులో డిపాజిట్ చేసి వ్యాపారికి నోటీసులు ఇచ్చారు.

# మెదడులో కల్లోలం

**45ఏళ్లలోపు వారిలోనూ బ్రెయిన్ స్ట్రోక్**


**అవగాహన లోపం.. జీవనశైలే కారణం**

**వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం**

**ధూమపానం, డ్రగ్స్ అలవాట్లతోనూ ముప్పు**

**మహిళల్లో హార్మోన్ల ఇబ్బందులతో స్ట్రోక్‌కు ఛాన్స్**

**తగిన జాగ్రత్తలు అవసరం అంటున్న వైద్యులు**



హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: శరీర అవయవాల పనితీరును నియంత్రించే మెదడు దెబ్బతినడం వల్ల కలిగే వ్యాధి బ్రెయిన్‌స్ట్రోక్. మెదడులో రక్తం సరఫరా సరిగ్గా జరగకపోవడం, రక్తనాళాలు చిట్లటం వంటి కారణా లతో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై పక్షవాతం బారిన పడతారు. ఈ వ్యాధి ఒకప్పుడు వృద్ధాప్యంలో ఉన్నవారికే వచ్చేది. కానీ ప్రస్తుతం 30 నుంచి 45ఏళ్ల లోపు యువత కూడా దీని బారినపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. జీవన విధానంలో మార్పులు, తీవ్రమైన ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల అనే మంది పక్షవాతానికి గురవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

**30శాతం మంది యువతే..** ఒకప్పుడు 55-60 ఏళ్లవారు ఎక్కువగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యేవారు. కానీ ప్రస్తుతం బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురయ్యే వారిలో 25 నుంచి 30శాతం మంది 45ఏళ్లలోపు వారే ఉంటున్నారు. హైదరాబాద్‌లోనూ రోజురోజుకు బ్రెయిన్‌స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. నిమ్స్‌లో నెలకు 40-50మంది వరకు ఈసమస్యలతో చేరుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వారికి వ్యాధి తీవ్రతను బట్టి జనరల్ మెడిసిన్, ఏఎంసీ న్యూరాలజీ విభాగాల్లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో వస్తున్న వారిలో రక్తంలో గడ్డలు ఏర్పడి మెదడుకు సరిగా రక్తప్రసరణ జరగకపోవడం వల్ల వచ్చే స్ట్రోక్ (ఇస్కిమిక్' 80శాతం మంది, రక్తనాళాలు చిట్లి (హెమరైజ్) 20శాతం మంది ఉంటున్నారు.

**ప్రధాన కారణాలు ఇవే..** పెద్దవయస్సు వారిలో రక్తపోటు, మధుమేహం స్ట్రోక్‌కు కారణంగా చెబుతున్నారు. 45ఏళ్ల వయస్సులోపు వారిలో హోమోసిస్టిస్, సిక్కుసెల్ అనే రక్తంలో జెనిటిక్ లోపాలు, వంశపారంపర్యం హెరాయిన్‌వంటి డ్రగ్, మద్యపానం, ధూమపానం, ప్రమాదాల్లో తలకు గాయాలైన వారిలో ఎక్కువగా స్ట్రోక్ వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వీరితోపాటు కదలిక లేని జీవన విధానం కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి స్ట్రోక్‌కు గురవుతున్నట్లు వెల్లడిస్తున్నారు. ఆడవారిలో హార్మోనల్ ఇబ్బందులు, రక్తనాళాల్లో లోపాల కార ణంగా కూడా స్ట్రోక్ రావచ్చంటున్నారు. గుండెలో పాలు ఉన్న వారిలోనూ బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువని వివరిస్తున్నారు.

**ఆ నాలుగు గంటలే కీలకం..** ఇప్పుడు బ్రెయిన్ స్ట్రోక్‌కు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. లక్షణాలను గుర్తించి నాలుగు గంటల్లోపు అస్పత్రిలో చేరుకుంటే స్ట్రోక్‌తో వైకల్యం రాకుండా వైద్యులు కాపాడగలుగుతున్నారు. ఇస్కిమిక్ స్ట్రోక్ వచ్చిన వారిలో త్రోంబలైసిస్ ఇంజెక్షన్‌ను ఇవ్వడం ద్వారా రక్తంలోని పూడికలు కరిగేలా చేస్తున్నారు. ముఖం, చేయి, కాలు ముఖ్యంగా శరీరం ఒకవైపున ఆకస్మిక తిమ్మిరి, బలహీనత ఏర్పడటం, ఆకస్మికంగా గందరగోళం ఏర్పడటం, మాట్లాడటం, అర్థం చేసుకోవడంలో ఇబ్బంది, కంటి చూపు మందగించడం, తలతిరగడం, బ్యాలెన్స్ తప్పడం, ఆకస్మికంగా తీవ్రమైన తలనొప్పి వంటికి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు.

**జీవన విధానం ముఖ్యం..**

ప్రతి ఒక్కరూ మంచి జీవన విధాన్ని అలవాటు చేసు కోవాలి. కదలిక లేనిజీవన విధానం కారణంగా చిన్నవయస్సులోనే కొలస్ట్రాల్ స్థాయిలు పెరిగి మధ్య వయస్సు వచ్చేసరికి స్ట్రోక్‌కు దారి తీస్తున్నాయి. వంశపారంపర్యంగా స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఉన్నవారు మందులు సక్రమంగా వాడటం ద్వారా ముప్పును తప్పించుకోవచ్చు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చాలావరకు ఈవ్యాధిని నివారించవచ్చు.

## మహిళా సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**మహిళా కమీషన్ లో కేసుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన ఛైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి**




బుద్ధ భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త : మహిళలు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణా మహిళా కమీషన్ ముందుండాలని,కమీషన్ ఛైర్ పర్స న్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కమీషన్ సభ్యులకు పిలుపు నిచ్చారు.బుద్ద భవన్ లోని మహిళా కమీషన్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఛైర్ పర్స న్ సునీతా లక్ష్మారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషన్ సభ్యులు షహీన్ అఫ్రోజ్,కొమ్ము ఉమాదేవియాదవ్,గద్దల పద్మ,సుధాం లక్ష్మి,కఠారి రేవతి రావు,కమీషన్ కార్యదర్శి కృష్ణకుమారి మరియూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్ పర్స న్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాల వారిగా తరచూ సమావేశాలు నిర్వహించి మహిళా సమస్యలను గుర్తించి వాటిని వీలైనంత త్వరిత గతిన పరిష్కరించేందుకు వీలుగా అధికారులను సమన్వయం చేయాలని సూచించారు.కమీషన్ సిఫార్స్ పై ఆయా ప్రభుత్వ శాఖలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని,అలాగే ఎలాంటి చర్యలు తీసుకున్నారో మహిళా కమీషన్ కు వివరణ ఇవ్వాలని లేదంటే సంబంధిత అధికారులు బాద్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇప్పటికే ఆ శాఖల వద్ద చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ఆస్తుల వివాదాలు,కోర్టు కేసుల పట్ల మహిళలు సంబంధిత శాఖలను ఆశ్రయించాలని,అవి కమీషన్ పరిధిలోకి రావని ఛైర్ పర్స న్ సునీతా లక్ష్మారెడ్డి సూచించారు.

## ఏళ్ల తరబడి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**పికెట్ నాలాపై 10 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి తలసాని, మేయర్, డిప్యూటీ మేయర్**



బేగంపేటలో పికెట్ నాలాను ప్రారంభించిన మంత్రి తలసాని, మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్

బేగంపేట అక్టోబరు 28, ప్రభాతవార్త : ఎన్నో సంవత్సరాల నుంచి వరద ముంపు సమస్యతో ఇబ్బంది పడుతున్న బేగంపేట పరిసర బస్తీ వాసుల కష్టాలను తీర్చేందుకు పికెట్ నాలాపై 10 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించారు.బేగంపేట డివిజన్‌లో పికెట్ నాలాపై సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఎన్‌డిపి) కింద సుమారు 10 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని మంత్రి తలసాని ప్రారంభించారు.ఎస్ ఎన్ డి పి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ది పనులలో పూర్తయిన మొదటి నిర్మాణం ఈ బ్రిడ్జి అని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి,జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, కార్పొరేటర్లు మహేశ్వరి కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు ఉప్పల తరుణి,నామన శేషుకుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరదతో పికెట్ నాలా పరిసర కాలనీల ప్రజలు ముంపుకు గురై అనేక ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు.సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎన్‌డిపి కింద 10 కోట్ల రూపాయల వ్యయంతో నాలాపై గతంలో ఉన్న దానికన్నా ఎత్తులో వెడల్పుతో నూతన బ్రిడ్జి నిర్మించడం జరిగిందన్నారు.ఈ పనులను అనుకున్న సమయానికి ముందే పూర్తి చేయడం పట్ల మంత్రి అధికారులను అభినందించారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఈ రహదారిలో నాలా పై బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా వాహనదారులు ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేసిన ట్రాఫిక్ పోలీసులను కూడా మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.ఎన్నో ఏళ్లుగా వరద ముంపుతో ఇబ్బంది పడుతున్న పలు బస్తీల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు ఆధ్వర్యంలో ఎస్ఎన్‌డిపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద వందల కోట్ల రూపాయల వ్యయంతో నగరంలోని అనేక నాలాల అభివృద్ధి, పునరుద్దరణ పనులను చేపట్టినట్లు వివరించారు.

# బీకేర్ ఫుల్

- అప్రమత్తం లేకపోతే సొమ్ము గోవిందా
- రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు
- బ్యాంక్ వివరాలు ఎవరికి చెప్పొద్దు
- అత్యాశకు పోతే ఉన్న నగదు మాయం



హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: సార్ మేము బ్యాంకు నుండి మాట్లాడుతున్నాం మీడెబిట్ కార్డు కాలపరిమితి ముగిసింది. కార్డు నెంబర్, పిన్ నెంబర్ మాకు చెప్తే దానిని పొడిగిస్తాం. అంటూ వాటిని సేకరించి నిమిషాల వ్యవధిలో కార్డు నుండి వేలాది రూపాయలను స్వాహా చేస్తున్నారు. మరికొందరు మీపాన్ నెంబర్‌ను అప్‌డేట్ చేస్తాం.ఆర్‌బిఐ ఉత్తర్వులు మేరకు తప్పకుండా చేయించుకోవాలి మీకార్డు వివరాలు ఇవ్వండని కొందరు, విదేశాల్లో మీపిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు కదా. మాట్రస్ట్ తరపున అలాంటి వారికి సహాయం చేస్తున్నాం, మీ బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వండి అంటూ ఖాతా నుండి డబ్బులు డ్రా చేస్తున్నారు. అంతే కాకుండా మీఖాతాలో ఎక్కువ డబ్బు ఉంది కదా. అలాంటి ఖాతాలను బ్లాక్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ మరికొందరు. మీకు విదేశీ లాటరీ తగిలింది లక్షల్లో డబ్బులు వస్తాయి. మినిమం లక్షరూపాయలు వేయండంటూ ఇంకొందరు ఇలా సామాన్యులను ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో మోసగిస్తునే ఉన్నారు. కొందరు అత్యాశకు పోయి డబ్బును చేతులారా చేజార్చుకుంటుండగా మరికొందరు అవగాహన లేక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇటీవల కాలంలో నగరంలో సాక్షాత్తూ ఒక ఎమ్మెల్సీ తన ఏటీఎం కార్డు వివరాలను గుర్తు తెలియని వ్యక్తులకు అందజేయగా ఖాతా నుండి వేల రూపాయలు చోరీ చేశారు. ఈవిషయమై సదరు ఎమ్మెల్సీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు రకరకాల నేరస్తులను చూసే ఓఎస్‌ఐ స్వయంగా బ్యాంకు ఖాతా వివరాలు గుర్తు తెలియని కొందరు ఫోన్‌చేస్తే అందించగా ఖాతా నుండి 50వేల వరకూ ఖాళీ అయ్యాయి.బడా బాబులు కొందరు బ్యాంకులను మోసగిస్తున్నా కొందరు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తూ బ్యాంక్ ఖాతాలు,ఏటీఎం కార్డుల నుండి సొమ్ముకాజేస్తున్నారు.

**ఈమెయిల్స్‌ద్వారా..** వ్యాపారస్తులు, మహిళలలను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కోటి రెండుకోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ ఉన్న కంపెనీల వివరాలు సేకరిస్తున్నారు. కంపెనీ తయారు చేసే ఉత ్పత్తుల గురించి తెలుసుకొని తమకు పెద్దఎత్తున సరుకు కావాలంటూ ఈమెయిల్స్ పంపిస్తున్నారు. విదేశాల వినియోగదారులుగా పరిచయం చేసుకుంటున్నారు.ఆర్డర్ కావాలంటే కాషన్ డిపాజిట్ నిబంధనలు పెట్టి లక్షలు కొల్లగొడుతున్నారు. ఈఏడాది మూడు కమీషనరేట్ల పరిదిలో పది కంపెనీల నుండి సుమారు ఇరవై లక్షల రూపాయలు వసూలు చేశారు.

**ఈ జాగ్రత్తలు అవసరం..** మీ ఈ మెయిల్‌కు వచ్చే లింకుల ద్వారా బ్యాంకు వెబ్‌సైట్‌లలోకి వెళ్ళొద్దు. మొబైల్ ఫోన్,కంప్యూటర్ ఆర్థిక లావాదేవీలు హ్యాక్‌కాకుండా యాంటీవైరస్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పబ్లిక్ వైఫై ఉపయోగిస్తూ ఆర్థిక లావాదేవీలు చేయకపోవడం మంచిది. వెబ్‌సైట్‌లు హెచ్‌టీటీపీఎస్‌తో మొదలవుతున్నాయా లేదా గమనించాలి. అనుమానం వస్తే వెంటనే బ్యాంకుకు ఫోన్‌చేసి వాకబ్ చేయాలి.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



రోడ్డు నిర్మాణ పనులు జరపాల్సిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : చిలకలగూడ నాగులూరి నర్సిహ్మా పార్కు సమీపంలో రూ. 15లక్షలతో జరుగనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం ఈ ప్రాంతాన్ని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ పరిశీలించారు. త్వరితగతిన పనుల పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ ఎంసీ అధికారులకు సూచించారు. ఫ్రైడేమార్కెట్ పార్కువద్ద స్థానికుల ఫిర్యాదు మేరకు భారీగా పెరిగిన చెట్ల కొమ్మలను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్లకొమ్మలను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ కార్యాక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ రఘు, ఏఈ కౌశిక్, నేతలు శ్రీనివాస్‌గౌడ్, టీవీశ్రీనులు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్నా డ్రైనేజీ లైన్ వేయరా?

ఖైరతాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: నెలలు గడుస్తున్నా డ్రైనేజీ పైపు లైన్ వేయడంలో ఇంకెంతకాలం అంటూ స్థానికంగా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖైరతాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి పురాతన కల్లు కంఫౌండ్ వద్ద ఇరువైపు ఉన్న డ్రైనేజీ పైపులు నామ్ కే వాస్తె అన్నట్లు నెలల తరబడిగా రోడ్డు మీదనే పడేయడం విశేషం. సంబంధిత అధికారులకు ఈ విషయమై అడిగినా ఇప్పుడు అప్పుడు అంటూకాలం వెల్లదీస్తున్నారు. ఇతరులను అడగ్గా బుడగ జంగ బస్తీకి చెందినవని అంటున్నారు. ఎందుకు ఇంతకాలం ఆగి ఉన్నట్లని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత శాఖతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని స్థానికంగా కొందరు సలహాలిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ డ్రైనేజీ పైపులైన్ పనులు ఇప్పటికైనా చేయాల్సిన అవసరం ఉంది.

## ట్రాఫిక్ నియమాలు

### పాటించకపోతే చర్యలు తప్పవు : గంగారెడ్డి

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఉత్తర మండలి ట్రాఫిక్ ఏసిపి ఏ.గంగారెడ్డి తెలిపారు. గురువారం మారేడ్‌పల్లి కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాహన చోదకులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్లు తప్పని సరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జంప్ చూయకూడదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శంకర్ రాజ్, మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.యాదేందర్, ట్రాఫిక్ ఎస్ఐలు రాంచందర్ నాయక్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మాలాధారణ



వివేకానంద్‌నగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో బిక్ష చేస్తున్న అయ్యప్పస్వాములు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : వివేకానంద్ నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానం ప్రాంగణంలో అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మాలా ధారణ చేసిన స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములకు జనవరి 1వ తేదీవరకు ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు బిక్ష ఉంటుందని స్వాములు పేర్కొన్నారు.

సిఎం కేసిఆర్ పథకాలు దేశంలో ఎక్కడా లేని

## విధంగా అమలౌతున్నాయి : సాయన్న



2వ వార్డు అన్నా నగర్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. శుక్రవారం 2వ వార్డు అన్నా నగర్, అర్జున్ నగర్‌లో 72 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సాయన్న, తిరుమలగిరి తహశీల్దార్ హసీనా బేగం, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా సాయన్న మాట్లాడుతూ ఆడపిల్లల వివాహానికి వారి తల్లిదండ్రులకు భారం పడకుండా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద 1లక్ష 116 రూపాయలను అందజేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఆసరా పింఛన్లు, దళిత బంధు, రైతు బంధు వంటి పథకాలతో ప్రతి ఏటా లక్షలాది మంది ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నివేదిత, దేవులపల్లి శ్రీను, మురళీ యాదవ్, పనస సంతోష్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణ చేయాలి

### నవంబరు 28, 29 తేదీలలో న్యూఢిల్లీలో భారత రాజ్యాంగ రక్షణ మహాధర్నా



వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న గజెల కాంతం, పిడమర్తి రవి

సైఫాబాద్ అక్టోబరు 28 ప్రభాతవార్త: ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబరు 28, 29 తేదీలలో ఛలో ఢిల్లీ పేరిట 'భారత రాజ్యాంగ రక్షణ మహాధర్నా' చేపడుతున్నామని తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి, పలు ప్రజా సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ మహా ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ గజ్జెల కాంతం, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయంకు సిఎం కెసిఆర్ అంబేద్కర్ పేరును పెట్టడం జరిగిందని, ఆదే విధంగా ప్రధాని నరేంద్రమోదీ కూడా పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. హిందువుల పేరు, శ్రీరాముడు పేరు మీద ప్రజలను దేవుళ్ళను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పది రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్రంలో నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేద్దామని ప్రయత్నించి విఫలం చెందారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు ఒరుగంటి వెంకటేశంగౌడ్, వడ్డెముని యోగి, రాపోలు రాములు తదితరులు ప్రసంగించారు.

## బిడ్డను పొట్టన పెట్టుకున్నారు

### ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు



గురుకుల పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న శ్రేష్టవి కుటుంబ సభ్యులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: గురుకుల పాఠశాల యాజ మాన్యం నిర్వాకం కారణంగానే తమ కూతురు మృత్యువాత పడిందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ కృష్ణవేణినగర్ కృష్ణవేణి క్యాంపస్ భవనంలో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పంతం శ్రేష్ఠవి(15) అనే విద్యార్థిని పాఠశాల భవనం పైనుంచి దూకి మృతి చెందిన సంఘటన విధితమే. ఈ సంఘటనకు సంబంధించి పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది చేసిన ఘాతకం వల్లే శ్రేష్ఠవి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ కూతురిని పొట్టన పెట్టుకున్న వారిని కఠినంగా శిక్షించాలని తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గురుకుల పాఠశాల వద్ద కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఆందోళన చేస్తున్న వారికి తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతుగా నిలిచి వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉదయం ఇడ్లీ తిన్న తర్వాత ఏం జరిగిందొ తనకు తెలియదని శ్రేష్టవి స్వయంగా తమకు చెప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పాఠశాల నిర్వాహకుల వేధింపుల వల్ల శ్రేష్టవి చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై కట్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## టిటిడి డైరీలు, క్యాలెండర్ల విక్రయి ప్రారంభం

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు ముంద్రించిన నూతన సంవత్సరం 'క్యాలెండర్లు, డైరీ-2023' అమ్మకం శుక్రవారం లిబర్టి వద్దగల టిటిడి తిరునిలయంలో ప్రారంభమైంది. డైరీ ధర 150 రూపాయలు, నిలువెత్తు శ్రీవారి క్యాలెండర్ 20 రూపాయలు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి 12 పేజీల క్యాలెండర్ 130 రూపాయలు, శ్రీవారు అలివేలుమంగ అమ్మవారి క్యాలెండర్ 20 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎఇఓ జగన్‌మోహనచారి తెలిపారు. ఇదిలా ఉండగా రేపటి (శనివారం) నుంచి ప్రతి శనివారం శ్రీవారి లడ్డు ప్రసాదం తిరునిలయంలో విక్రయించబడునని చెప్పారు. తిరుమల నుంచి ప్రత్యేకంగా లడ్డు ప్రసాదం వస్తుందని, ఒక్కొక్కలడ్డు ధర 50 రూపాయలని ఆయన తెలిపారు.

## హైకోర్టు ఆదేశాల ప్రకారం సింగరేణి యూనియన్‌కు వెంటనే ఎన్నికలు జరపాలి

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: హైకోర్టు ఆదేశాల ప్రకారం తక్షణమే సింగరేణి యాజమాన్యం, సెంటర్ లేబర్ కమీషనర్ యూనియన్‌కు ఎన్నికలు జరపాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో యూనియన్‌కు ఎన్నికలు జరపకుండా యాజమాన్యం రెండు సంవత్సరాల నుంచి తత్సారం చేస్తున్నదని యాజమాన్యం వైఖరిపై సింగరేణి వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిందని, లేబర్ కమిషనర్‌ను కూడా ఆశ్రయించినా పట్టించు కోలేదని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. దీంతో యూనియన్ హైకోర్టును ఆశ్రయించిందని హైకోర్టు పరిశీలించి తక్షణమే ఎన్నికలు జరపాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. యూనియన్‌ను వి.ఎస్.బోస్ అభినందించారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన సత్రం ప్రారంభం



అయ్యప్ప స్వామికి హారతి ఇస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్నదాన సత్రాన్ని మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు మేయర్ అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్(గురుస్వామి), కార్పొరేటర్ సురేష్‌రెడ్డి,అభిషేక్‌రెడ్డి, వాకలపూడి రంగ రాయ ప్రసాద్, జగన్‌యాదవ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కొడవటిగంటి కుటుంబరావు రచనలు సమతా వాదనలు

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: కొడవటిగంటి కుటుంబరావు రచనలు సమతా వాదనలు, హేతుబద్ద దృక్పథంతో ఉంటాయనని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గానసభ నిర్వహణలో ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త కొడవటిగంటి కుటుంబరావు జయంతి సభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ 'కోకు'గా ప్రసిద్ధిగాంచిన కుటుంబరావు రచనాశైలి విలక్షణమని, సులభ భాషలో లోతైన భావాలను అందిస్తారనని, ఇందుకు చదువు కథ ఉదాహరణ అని అన్నారు. చందమామ పిల్లల కథపత్రికలో పనిచేసిన కాలంలోనూ పిల్లలకు హేతువాద తార్కిక ధోరణిలోనే కథలు అందించేవారని గుర్తు చేశారు.

# అప్పులు తీర్చడం కోసం చైన్‌స్నాచింగ్

### స్నాచర్‌తో పాటు సహకరించిన మహిళ అరెస్టు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శిల్పావల్లి

గచ్చిబౌలి, అక్టోబరు 28 ప్రభాతవార్త : చేసిన అప్పులు తీర్చడం, బ్యాంకులో తాకట్టుపెట్టిన వస్తువులను విడిపించడం కోసం ఓ వ్యక్తి చైన్‌స్నాచర్‌గా మారాడు. ఆర్‌సి పురంలో మహిళ మెడలో చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తితో పాటు సహకరించిన మహిళను సైతం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో డిసిపి శిల్పావల్లి వెల్లడించారు... మహారాష్ట్ర పరిధిలోని ముంబయి అంబేద్కర్‌నగర్‌కు చెందిన తుషార్ హీరామాన్ కాంబే(32) నగరానికి వలస వచ్చి అమీర్‌పేటలో నివాసం ఉంటున్నాడు.కాంబేకు గతంలోనే పెళ్లి జరుగగా, ప్రస్తుతం భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఇతనికి చందానగర్ హుడా కాలనీలో నివాసం ఉండే మీగడ పద్మలత(30) పరిచయం అయ్యింది. పద్మలతకు గతంలోనే పెళ్లి జరుగగా, భర్తకు దూరంగా ఉంటుంది. కాంబేతో పరిచయంతో ఇద్దరు సహజీవనం చేస్తున్నారు. కాగా వీరికి అప్పుడు పెరిగిపోవడం, బ్యాంకులో తాకట్టుపెట్టిన వస్తువులను విడిపించుకోవడం కోసం దొంగతనం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా బిహెచ్‌ఈఎల్‌లో చైన్‌స్నాచింగ్‌కు కాంబే పథకం వేశాడు. ఈనెల 19వ తేదీన సాయంత్రం బిహెచ్‌ఈఎల్‌లో నివాసం ఉండే మర్రి కనకమహాలక్ష్మి ఈవినింగ్ వాకింగ్ కోసం స్థానికంగా ఉన్న రహదారి మీదకు వచ్చి వాకింగ్ చేస్తుంది. కాగా వెనుక నుంచి వచ్చిన కాంబే మహాలక్ష్మి మెడలో ఉన్న నల్లపూసల దండ, పుస్తెలతాడును స్నాచింగ్ కోసం ప్రయత్నించాడు. నల్లపూసల దండ సగానికి తెగిపోగా, చేతికి చిక్కిన సగం నల్లపూసల దండ, పుస్తెల తాడును తీసుకొని అక్కడి నుంచి పారిపోయాడు. మహాలక్ష్మి కేకలతో స్థానికులు పట్టుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో మహాలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఆర్‌సిపురం పోలీసులు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన కాంబేతో పాటు అతనికి సహకరించిన పద్మలతను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 3.2తులాల బంగారు ఆభరణాలు, 1.3తులాల నల్లపూసల గొలుసు, 6,900రూపాయల నగదు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ సంజయ్‌కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింగారపఉ రమేశ్‌గుప్త, సహ అన్నదాతలు ప్రొద్దుటూరి నర్సింహారావు, కెవివి.ప్రసాద్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, అదనపు కార్యదర్శి బాలకుమార్, కోశాధికారి చిట్టిమల్ల శ్రీనివాస్, ప్రాజెక్ట్ చైర్మన్ టి.రవి, సింగారపు రమేశ్‌గుప్త, సురేందర్‌గుప్త, బాలచందర్, పి.రమేశ్, జె.నర్సింగరావు, బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులను అభినందించారు.

## గాంధీనగర్‌లో సదర్ సయ్యాట

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్‌లో బిజెవైఎం డివిజన్ కార్యదర్శి చిట్టబోయిన సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిచిన 'సదర్ సమ్మేళనం' కార్యక్రమానికి వినయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా దున్నపోతుల ప్రదర్శన నిర్వహించే పండుగ సదర్ అని అన్నారు. కార్యక్రమంలో బిజెవైఎం నేతలు ఆనంద్‌రావు, డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, సాయిసంతోష్, జ్ఞానేశ్వర్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



పద్మావతినగర్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్ గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. శుక్ర వారం పద్మావతినగర్‌లో రూ.70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఇప్పటికే కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుల లింగాల ఆయలయ్య, బస్తీ అధ్యక్షులు జావేదుద్దీన్, యోగిరాజు స్వామి, వర్క్ ఇన్స్‌పెక్టర్ వినాయకరావు, నజ్మ, రేణుక, స్వరూపా తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులను వేధిస్తున్న న్యాయవాది నుంచి రక్షించాలి



బాధితునికి మద్దతు తెలుపుతున్న మహిళలు, ప్రజలు

బేగంబజార్, అక్టోబర్ 28ప్రభాతవార్త: వ్యాపారస్తులను వేధిస్తున్న ఓ న్యాయవాది నుంచి రక్షించాలని కోరుతూ రిసాల అబ్దులా వ్యాపారులు తమ షాపులు మూసి నిరసన తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో ఎక్కడ నూతన భవనం నిర్మిస్తేచాలు ఆ న్యాయవాధి భవనం నిర్మించే యాజమానులకు జిహెచ్‌ఎంసి ద్వారానోటిసు ఇప్పించడం డబ్బులు ఇవ్వాలని వేధింపులకు తట్టుకోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోణప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నట్లు వ్యాపారులు ఆరోపించారు.నిర్మాణంలో ఉన్నభవనాలపై కేసులు వేయించడం డబ్బులు వసూలు చేయడం పరిపాటిగా మారిందన్నారు.న్యాయవాధి వేధింపుల నుండి తమకు రక్షణ కల్పించాలని భాధిత ప్రకాష్‌జైన్ కుటుంబీకులు వాపోయారు.అతనిపై బార్‌కౌన్సిల్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న వ్యాపారులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులు



పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సరోజిని గార్డెన్‌లో రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిభిరంలో సీఐ ప్రశాంత్‌తో పాటు 62మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని రక్తాన్ని దానం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలపై వినతి

నిజాంపేట్, అక్టోబర్28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు వాణి శుక్రవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాజీవ్ గాంధీనగర్ 16వ వార్డు ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేపీ నేతలు



నాచారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: టీఆర్ఎస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బిజెపి దిష్టి బొమ్మలను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నేతలు నాచారం ప్రధాన రోడ్డుపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.బీజేపీ అధ్యక్షులు ప్రకాష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు పాల్గొని సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చర ఉపాధ్యక్షులు రాగిరి మెహన్ రెడ్డి, ఉప్పల్ మహిళ కన్వీనర్ అనితా రెడ్డి, జిల్లా ఓబీసీ సెక్రటరీ హనుమంత్, బీరధర్, చంద్రమౌళి, శ్రీధర్‌రెడ్డి, దయగౌడ్, పాదం వెంకటేష్, మంజు వాని, అరుణ, వెంకటేశ్వర్లు, రాజు, నాగేష్, పలువురు పాల్గొన్నారు.

## బిజెపి నిరసన

తార్నాక, అక్టోబర్ 28 ప్రభాతవార్త: బీజేపీ దిష్టిబొమ్మల దగ్దానికి నిరసనగా శుక్రవారం రాత్రి లాలాపేట్ ప్రధాన రోడ్డుపై బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు బీజేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు రాము వర్మ, మెట్టుగూడ డివిజన్ అద్యక్షులు శ్రీధర్, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, ఉపేందర్ యాదవ్, రాజుజైన్, గోవర్ధన్, విజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### ఈ నెల 2 నుంచి టూర్ ప్యాకేజీ.. ఆర్.ఎం.సి.హెచ్.వెంకన్న

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త కార్తీక మాసం సందర్భంగా పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రతి శని, ఆదివారాల్లో సికింద్రాబాద్ జెబిఎస్, ఇసిఐయల్‌ల నుంచి ప్రత్యేక బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసి సికింద్రాబాద్ రీజినయల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. శుక్రవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్.వెంకన్న మాట్లాడుతూ జూబ్లీ బస్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి అలియాబాద్‌లోని రత్నాలాయం వర్గల్‌లోని సరస్వతీ దేవాలయం, కొమురవెల్లిలోని మల్లికార్జున స్వామి దేవాలయం, కీసర గుట్టలోని శివాలయం, చేర్యాల్, లక్ష్మీ నర్సింహ్మా స్వామి దేవాలయాల్లో అదే విధంగా ఇసిఐయల్ నుంచి 7.30 గంటలకు వర్గల్ సరస్వతీ దేవాలయం, యాదగిరిగుట్ట, కీసర గుట్ట, టూర్ ప్యాకేజ్ ఉంటుం దన్నారు. పెద్ద వారికి టికెట్ ధర 500 రూ. 12 సంవత్సరాల లోపు పిల్ల లకు రూ.350 టికెట్ ఉంటుందన్నారు. పుణ్యక్షేత్రాలు, (టూర్)కు వెళ్లే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మానసిక పరివర్తన మానవీయ విలువల రక్షణ ఎంతో అవసరం

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి



విజేతలకు లక్షరూపాయల చెక్కును అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి, వకుళాభరణం, బుర్రావెంకటేశం, గౌరీశంకర్, పద్మజారెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, అక్టోబరు 28 ప్రభాతవార్త : మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే కళారూపాలను అందించే లక్ష్యం, మానవీయ విలువల పరిరక్షణ, మానసిక పరివర్తన, మానవత్వ కాంక్ష, విశ్వసమతా భావన కోసం ఏర్పడిన విశ్వసాహితీ ట్రస్ట్ రేపటితరం ఆలోచనలను అనుబంధాలకు విలువనిచ్చేలా నిర్మించడం కోసం మానవ సంబంధాలను బలోపేతం, మానవీయ విలువల్ని సుసంపన్నం చేయడం, అనుబంధాలు, ఆత్మీయతలను మనసునిండా నింపేందుకు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటితరం ద్వారా రేపటితరం హృదయానికి హత్తుకుపోయేలా పరిచయంచేసి పంచేందుకు, సన్మార్గాన్ని సమాజానికి చూపేందుకు విశ్వసాహితీ ట్రస్ట్ కళాయజ్ఞం అపూర్వం, అనితరసాధ్యమని, నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలంగాణ శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. విశ్వసాహితీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం నుండి రాత్రి వరకు జరిగిన 3వేల మందితో జరిగిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం రచించిన అమ్మగేసిన బొమ్మ, బతుకమ్మ పాటల వీడియో పోటీల విజేతలకు అవార్డుల ప్రదాన మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోచారం శ్రీనివాసరెడ్డి విశిష్ట అతిథులు డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జూలూరు గౌరీశంకర్, పద్మజారెడ్డి, రాణి కుముదిని, హనుమాన్ చౌదరి, డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, రాధాకృష్ణ, హరిణి, సాయి చరణ్, పింగళి చైతన్య, బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ రాజయోగిని కుల్‌దీప్ దీదీ, బుర్రా వెంకటేశం, విజయేంద్రప్రసాద్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసంచేసి ప్రసంగిస్తూ బుర్రా వెంకటేశం రచించిన పాటలు అందరి హృదయాలకు కదిలించి ఆనంద ఆహ్లాదాలతోపాటు గొప్ప సామాజిక సందేశాన్నీ అందించాయని కొనియాడుతూ ఆయన్ను ఎంతగానో ప్రశంసించి అభినందనలు తెలిపారు. కళలు, సాహిత్యం మనిషిని అభివృద్ధిపథం వైపు నడిపిస్తాయని, విద్యార్థులు ఆయా ఉన్నత ఉత్తమ ఆశయాలతో తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని పోచారం పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనివాసరెడ్డి ఇతర అతిథులతో కలిపి అమ్మగేసిన బొమ్మ మొదటి బహుమతిని ఇందిరాప్రియదర్శిని కాలేజీ, ద్వితీయ బహుమతి మహేశ్వరం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కాలేజీ విజయ నగరం కుసుమిత, తృతీయ బహుమతి కేశంపేట మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లకు బతుకమ్మ పాట మొదటి బహుమతి లావణ్య గ్రూప్, రెండోబహుమతి ఎంజెపి. సొసైటీ, మూడోబహుమతి రష్యా బ్రహ్మ కుమారీస్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. వీడియోలు పంపిన విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం విశిష్ట అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ కళా, సాంస్కృతిక ప్రదర్శనలు విచ్చేసిన అశేష ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని మంత్రముగ్ధులను చేశాయి.

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే సహించేది లేదు



మూసి పరివాహక ప్రాంతాన్ని సందర్శిస్తున్న గౌతంరావు

**గౌతంరావు హెచ్చరిక**

హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే సహించేది లేదని కబ్జాదారులు ఎంతటివారైన వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రజలతో పోరాటం చేస్తామని, అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు హెచ్చరించారు. మూసిపరివాహక ప్రాంతమైన ఈ ప్రాంతాన్ని పార్కులతోపాటు, ఆటస్థలాలుగా మారిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం గోల్నాక డివిజన్‌లో కమలానగర్, తులసిరామ్‌నగర్ తదితర బస్తీలలో డివిజన్ కన్వీనర్ మూల రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన మూసి పరివాహక ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా మాట్లాడారు. కబ్జాదారుల నుంచి ప్రభుత్వం స్థలాలను కాపాడాలని ప్రభుత్వ యంత్రాగం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను ప్రభుత్వం కాపాడకపోతే బిజెపి ఉద్యమం చేపడుతుందని గౌతంరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కత్తుల సుదర్శనరావు, మొహమ్మద్ సలీం, ఆర్కె రామ్‌చందర్, దామోదర్‌నాయుడు, ఖాజా, పప్పి, జంగయ్య, సునీల్, రాజేష్, ఈశ్వర్, అనిత, బద్రి, రాజు, రంగారావు, రవీందర్, శంకర్, రాకేష్, శ్రీనివాస్, వినోద్, స్థానిక బస్తీ కమిటి నాయకులు రాజు, మల్లేష్‌గౌడ్, సంతోష్ పాల్గొన్నారు.

# హెచ్‌పిఎస్‌లో బాలికల ఎన్‌సిసి ఆర్మీ యూనిట్

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఆర్మీ,ఎయిర్ఫోర్స్,నేవీ వింగ్‌లు ఇప్పటికే ఉండగా తాజాగా బాలికల ఎన్‌సిసి యూనిట్7(టి) కింద మరొక నూతన బాలికల విభాగాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రంజిత్ చాకో మాట్లాడుతూ దీని ద్వారా బాలికలకు ప్రాధమిక సైనిక శిక్షణ లభిస్తుందన్నారు.సాయుధ దళాలను వృత్తిగా ఎంచుకునేందుకు ఇది దోహదపడుతుంది.ఎన్‌సిసి ద్వారా విద్యార్థులు సహృదయత,క్రమశిక్షణ, లౌకిక దృక్పధం,జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొనే స్ఫూర్తిని పెంపొందించడం కోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఎన్‌సిసి అనేది యువతను బాధ్యతాయుతమైన పౌరులుగా,మంచి మనుషులుగా, సమర్ధులైన నిపుణులుగా తీర్చిదిద్దుతుందని,విద్యార్ధులకు తెలియజేసారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క 10 ప్రధాన జీవన నైపుణ్యాలపై కూడా విద్యార్ధులు దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్‌సిసి పాట అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రూప్ అడ్మిన్ ఆఫీసర్ కల్నల్ పంకజ్ శర్మ,మేజర్ మీను తోమర్(ఏట),ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవ్ ధియో సారస్వత్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీమతి పూసపాటి అమృత చంద్రరాజు,రిజిస్ట్రార్ కల్నల్ పిఎల్‌ఎన్ శర్మ పాల్గొన్నారు. నూతన బాలికల ట్రూప్‌కి కేర్ టేకర్ ఆఫీసర్ గా శ్రీమతి శిరీషా బండారి బాధ్యత వహించనున్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవ్‌లకు మేలు : మంత్రి తలసాని



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ, కురుమల సంఘం నేతలు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవ, కురుమలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శు క్రవారం తలసాని నివాసంలో పలువురు యాదవ, కురుమల సంఘం నేతలు మంత్రి తలసానికి గొంగడికప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవ్‌లకు అనేక సంక్షేమ పథకాలు లభించాయన్నారు. యాదవ్‌లు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. ఈ నెల 26న నిర్వహించిన యాదవ, కురుమల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరుగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు అయోధ్య యాదవ్, నాయకులు కడారి అంజయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వస్తువుల విలువలకు ఇస్తున్న ప్రాధాన్యత సంగీతం, సాహిత్యం వంటి కళలకు ఇవ్వడం లేదు

**బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం**



గాయనీమణులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: వస్తువుల విలువలకు ఇస్తున్న ప్రాధాన్యత నేడు సంగీతం, సాహిత్యం వంటి కళలకు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వేంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. సుమధుర సంగీత స్వరధాన ఆధ్వర్యంలో 'సంకీర్తన తరంగిణి' కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బుర్రా వెంకటేశ్వం మాట్లాడుతూ భక్తి అనేది భయంతో కాకుండా చిత్తశుద్ధితో చేయాలని, కళలు పేరు కోసమో ధనం కోసమో కాకుండా ఆసక్తితో సాధన చేయాలని అన్నారు. త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజన్‌ట్రస్ట్ నిర్వాహకులు రాధిక, హారిప్రియ తదితరులు పాల్గొన్నారు. బ్రమ్మమొక్కడే..పరబ్రమ్మమొక్కడే అని ప్రతి మానవుడిలోనే కాక ప్రతి జీవిలోను ఉన్నాడని చాటిచెప్పిన దక్షిణభారత తొలి వాగ్గేయకారుడు అన్నమాచార్యులు వారి కీర్తనలను భవబంధురంగా గాయనీమణులు ఉమారమణ సారధ్యంలో లక్ష్మీకామేశ్వరి, పద్మ, కృష్ణజ్యోతి, లక్ష్మీదేవి, జయశ్రీ, ఫణి శ్యామల తదితరులు గోష్ఠిగానం చేశారు.

# శంకరమంచి పార్థసారథికి 'ఉభయరంగ రచనా ప్రవీణ' పురస్కార ప్రదానం



శంకరమంచి పార్థసారథికి 'ఉభయరంగ రచనా ప్రవీణ' పురస్కారం అందించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: దొంగల బండి నాటకంలో ఐనా, ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్ళాం వంటి చిత్రాల్లోనైనా సున్నిత హాస్యరచనలో ప్రావీణుడు శంకరమంచి పార్థసారతి అని వక్తలు కొనియాడారు. యువ కళావాహిని, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ నాటక రచయిత డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు శతజయంతి సందర్భంగా ప్రముఖ నాటక రచయిత శంకరమంచి పార్థసారథికి 'ఉభయరంగ రచనా ప్రవీణ' పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం డాక్టర్ అక్కినేని నాగేశ్వరరరావునాటక కళాపరిషత్ అధ్యక్షుడు, 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు తనయులు కొర్రపాటి రాజశేఖర్ హాజరై ఈ పురస్కారాన్ని పార్థసారథికి అందించి గౌరవించారు. కార్యక్రమంలో త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీదేవి, నటులు, దర్శకులు మల్లాది భాస్కర్, సినీ విజ్ఞాన విశారద ఎస్వీ.రామారావు, నిర్వాహక సంస్థ అధినేత, 'కళావాచస్పతి' లంక లక్ష్మీనారాయణ, ఎం.ఎ.హమీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలలో భాగంగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు మాటలు రాసిన 'ఇద్దరు మిత్రులు' చలనచిత్రాన్ని ప్రదర్శించారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి బిజెపి యత్నం

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త : గడచిన రెండు రోజులుగా అధికార టీ ఆర్ ఎస్,భాజపా పార్టీల మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు అంశంపై జరుగుతున్న ఘటనలపై రాంగోపాల్‌పేట భాజపా డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంజీ రోడ్డు లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించడాన్ని పోలీసులు నిలువరించారు.ఈ సంఘటనపై టీఆర్ఎస్ శ్రేణులు గురువారం భారత ప్రధాని మోదీ దిష్టి బొమ్మను కాల్చడాన్ని తీవ్రంగా నిరసిస్తూ భాజపా శ్రేణులు శాంతి యుతంగా ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించాయి. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని నిలువరించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**LOSS OF DOCUMENTS**

★ I, RAJESH KAPOOR S/o. RAMESH KAPOOR, R/o. Plot No.840, Road No.43, Jubilee Hills, Hyd., T.S., have lost my Original Documents 1) Sale Deed Vide Doct. No.21693/2006, 2) Link Doct.No.5083/2005, while shifting house from Jubilee Hills to Madhapur. If anyone found please Contact above address.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం : జంపనప్రతాప్



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి యాదవ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని యాదవ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ యాదవ్, కార్తీక్ యాదవ్, జగ్గు యాదవ్, జె.పి.యువసేన ప్రతినిధులు శశి, మౌలా, పెరుక మహేందర్, షిరాజ్, సాయితేజ, చోటు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కుల నగర కీర్తన ఊరేగింపు



కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి నాయకులు శ్రీనివాస్‌రావు తదితరులు

చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : చార్‌మహల్ గురుద్వారా ప్రభందక్ కమిటి ఆధ్వర్యంలో గురువారం రాత్రి హైదరాబాద్ పాతనగరంలో నిర్వహించిన సిక్కుల నగర కీర్తన ఊరేగింపుకు ప్రధాన రహదారులలో వేధికలను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. కుడా స్టేడియం నుంచి ప్రారంభమైన ఊరేగింపు చార్‌మహల్ గురుద్వారా వరకు ఊరేగింపు కొనసాగింది.మూసాబౌలి వద్ద వైఎస్ఆర్‌పి నాయకులు తిరుపతి శ్రీనివాస్‌రావుతో పాటు నర్సింగరావు, అన్వర్,జాఫర్ నిజామిలు సిక్కుల నగర కీర్తన ఊరేగింపుకు స్వాగతం పలికారు.

# ఘనంగా సదర్ సమ్మేళనం



చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఉప్పుగూడ, లాల్‌దర్వాజ ప్రాంతాలలో సదర్ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఎసిపి బి.రాజేందర్ యాదవ్,భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బి.రమేష్ యాదవ ,బి.రోహిత్ యాదవ్,లక్ష్మణ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సదర్‌కు తరలివచ్చిన యాదవ్‌లు



సదర్ మేళాలో పాల్గొన్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, జిజిఎఫ్‌వై చైర్మన్ గడ్డంశ్రీనివాస్‌యాదవ్‌లు

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా నిర్వహించిన యాదవ్ సదర్ సమేళ్మనంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి యాదవులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, గడ్డంగంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమనేత ఆర్వీమహేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

**రూ.70వేల విలువ చేసే 20ప్యాకెట్ల హెరాయిన్, 2మొబైల్ ఫోన్లు స్వాధీనం**




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి సందీప్

కుత్బుల్లాపూర్, అక్టోబర్28 ప్రభాతవార్త: ఈజీ మనీకి అలవాటుపడి డ్రగ్స్ సప్లై చేస్తున్న ఇద్దరు నిందితులను జగద్గిరిగుట్ట పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. షాపూర్ నగర్‌లోని బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపి సందీప్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజస్థాన్‌కు చెందిన మనోజ్(24), రామారం(23) అనే ఇద్దరు వ్యక్తులు ఈజీ మనీకి అలవాటుపడి రాజస్థాన్ నుంచి నిషేదిత డ్రగ్స్‌ను తక్కువ ధరకు తీసుకువచ్చి నగరంలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో విక్రయిస్తున్నారు. ఇదే క్రమంలో గాజులరామారం రావినారాయణరెడ్డినగర్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు హెరాయిన్ అమ్ముతున్నారనే పక్కా సమాచారంతో జగద్గిరిగుట్ట పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి మనోజ్, రామారం ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు నిందితుల నుంచి 70వేల రూపాయలు విలువ చేసే 20 హెరాయిన్ ప్యాకెట్లు, 2 మొబైల్స్‌లను స్వాధీనం చేసుకున్నామని, ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, డ్రగ్స్‌ను అమ్ముతున్నారనే సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: జల్సాలకు అలవాటుపడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిని శుక్రవారం జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. షాపూర్‌నగర్‌లోని బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సందీప్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల17వ తేదీన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్‌స్నాచింగ్ కేసులో నిందితుడైన బీకర్ సింగ్(23)ను జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. జగద్గిరిగుట్టదేవమ్మబస్తీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న బీకర్ సింగ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో కూడా పలుమార్లు చైన్ స్నాచింగ్ చేసిన కేసులలో నిందితుడని పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 6గ్రాముల పుస్తెల తాడు, స్నాచింగ్‌లకు ఉపయోగిస్తున్న హోండా ఆక్టివా బైకు, మొబైల్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు.

# జాతీయస్థాయిలో అఖిల భారత ఇంద్రజాల సమ్మేళనం 'మాయాజాలం-2022'



సమావేశంలో జాతీయస్థాయి ఇంద్రజాల సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమేష్, ప్రదీప్, నాగేశ్వరరావు, రమ్యశ్రీ తదితర కమిటీ సభ్యులు

రవీంద్రభారతి, అక్టోబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ మాజిక్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో పెద్దయెత్తున అఖిల భారత ఇంద్రజాల సమ్మేళనం 'మాయాజాలం-2022' పేరున నిర్వహించనున్నట్లు సమ్మేళన కన్వీనర్, తెలంగాణ మాజిక్ అకాడమీ అధ్యక్షుడు ప్రముఖ ఇంద్రజాలకుడు మర్రి రమేష్ శుక్రవారం మధ్యాహ్నం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. నవంబరు 12, 13 తేదీల్లో ఉదయం 9 నుండి రాత్రి 9గంటల వరకు 12గంటలపాటు నిర్విరామంగా జరిగే ఈ సమ్మేళనం బ్రోచర్‌ను కమిటీ సభ్యులు, ఇంద్రజాలకులు ప్రదీప్ రంగ్రేజ్, నాగేశ్వరరావు, ఫణిమాధవ్ కస్తూరి, రమ్యశ్రీ, మారుతిజోషి, ఆంజనేయులు, వై.వెంకటేశ్వర్లు, వసంతఖ తదితరులతో కలిసి రమేష్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ రెండురోజుల సమ్మేళనంలో పాల్గొనేందుకు జాతీయస్థాయిలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మాత్రమే కాకుండా బ్యాంకాక్, న్యూయార్క్ తదితర దేశాల నుండి కూడా 500లకుపైగా ప్రముఖ, వర్ధమాన, ప్రవర్ధమాన ఇంద్రజాలకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. అంతర్జాతీయంగా 10కిపైగా దేశాలలో 5వేల పైచిలుకు ఇంద్రజాల ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా అనేక మాజిక్ ఫెస్టివల్స్ నిర్వహించిన అనుభవంతో ఇంద్రజాల కళాకారులను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించి జాతీయస్థాయి ఇంద్రజాల పోటీలు, ప్రముఖ ఇంద్రజాల ప్రముఖులచే ప్రదర్శనా సహిత ప్రసంగాలు వర్ధమాన, గాలా ప్రదర్శనలు ప్రవర్ధమాన ఇంద్రజాల కళాకారుల కోసం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమ్మేళనాన్ని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభిస్తారని, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ప్రముఖ ఇంద్రజాలకులు బి.వి.పట్టాభిరామ్, బి.ఎన్.ఎస్.కుమార్, యోనే, క్రాంతికార్, హాసిం తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేదే సదర్

**మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్**



సదర్ ఉత్సవంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేదే సదర్ ఉత్సవం అని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. గురువారం రాత్రి ముషీరాబాద్‌లో నిర్వహించిన సదర్ ఉత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై దున్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ దీపావళి పండుగ తరువాత జరుపుకునే సదర్ పండుగ కేవలం యాదవుల పండుగ మాత్రమే కాదని, అన్ని కులాల వారు, మతాల వారు కూడా ఈ సదర్‌లో భాగస్వాములు అయ్యి, ఐకమత్యాన్ని చాటిచెబుతారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట ఇన్‌చార్జి ఐలయ్య, జనగల శ్రీనివాస్‌యాదవ్, పాశం అనిల్ కుమార్ యాదవ్, నరేష్‌యాదవ్, మేడి సురేష్, కృష్ణగౌడ్, పెండం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కమిటీ, సైబర్ భద్రతపై వర్క్‌షాప్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ది అండ్ శిశు సంక్షేమ శాఖ సహకారంతో హెవెన్ హోమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని సెయింట్ మేరీస్ కాలేజ్‌లో మహిళా సాధికారత కమిటీ సైబర్ భద్రతపై వర్క్‌షాప్ నిర్వహించారు.

శుక్రవారం రిసోర్స్ పర్సన్‌లుగా వరలక్ష్మి, జి.కృష్ణ చింతల వ్యవహరించారు. హెవెన్ హోమ్స్ సొసైటీ స్థాపకులు, అధ్యక్షురాలు వరలక్ష్మి జి.స్పై కెమెరాల వినియోగం ద్వారా మహిళల గోప్యతకు భంగం కలిగించడానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ వర్క్‌షాప్ సుమారు 200 మంది యువతులకు తమ విభిన్నమైన, దృఢమైన అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. వాయిస్ ఆఫ్ భారత్ ప్రచారం గురించి వరలక్ష్మి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో స్పై కెమెరాల అక్రమ వినియోగానికి వ్యతిరేకంగా చట్టాలను మార్చడానికి తాను ప్రయత్నిస్తున్నానని, బహిరంగ ప్రదేశాలను మళ్లీ సురక్షితంగా మార్చడానికి ప్రయత్నిస్తోందన్నారు. డిజిటల్ ప్రపంచంలో మహిళలకు ఎదురయ్యే విభిన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు చింతల మైండ్‌ఫుల్‌నెస్ పాజిటివ్ థింకింగ్ వంటి విభిన్న పద్ధతులను రూపొందించారు. యువతులు ఈ స్పై కెమెరాలు ఉన్న ప్రదేశాల గురించి తెలుసుకోవడం, నిర్దిష్ట యాప్‌లను ఉపయోగించి వాటిని ఎలా గుర్తించాలి అనే దాని గురించి వారికి అవగాహన అందించడం గురించి మాట్లాడారు. జ్ఞానమే శక్తి సెషన్ సమక్షంలో సెయింట్ మేరీస్ కాలేజ్ యూసుఫ్‌గూడ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత ఎదుర్కొనే ఆందోళనలు ఎలా అదిగమించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్న నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆర్మీ ఏరియాలో రోడ్లను మూసి వేయకూడదు : మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆర్మీ ఏరియాలో రోడ్లను మూసి వేయకూడదని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, జక్కుల మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు రక్షణ శాఖ 2018లో విడుదల చేసిన రూల్ ప్రకారం ఆర్మీ పరిధిలోని 21 రోడ్లను తెరిచి ఉంచాలని శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్‌కు మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ ఆర్మీ ఏరియాలో 6 రోడ్లను శాశ్వతంగా మూసి వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్ల మూసి వేతవల్ల యాప్రాల్, బొల్లారం, మల్కాజిగిరి, సైనిక్‌పురి ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు నళిని కిరణ్, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కట్టమైసమ్మ ఆలయం అవరణలో నూతన సన్నిధానం ప్రారంభం

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 28ప్రభాతవార్త: సీతారాంబాగ్ కోమటికుంట,కట్టమైసమ్మ ఆలయం అవరణలో నూతనంగా నిర్మించిన సన్నిధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో శ్యామ్,అరుణ్ కుమార్, పూజల్లో రవిమాదిగ, యేగ్గుస్వామి, విజయ్‌కుమార్‌మాదిగ, ఎస్.కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. 6వ వార్డులోని భవాని నగర్, సీతా రామ్ పూర్ ప్రాంతాల్లో 26 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. బానుక నర్మధ, బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, శంకరయ్య, బండి పాల్గొన్నారు.


**LOSS OF DOCUMENT**

General public is hereby informed that, I, Smt. B. Manjari W/o Late. M. N. Rao, Aged about 59 years, Occupation: Government Service, Resident of Flat No.103, 10-2-318, Sai Krupa Avanthi Apartments, Street No.4, Road No.7, West Marredpally, Secunderabad, Phone No. 9849582596, had lost my link Original Sale Deed Documents No. 1703/1981, 130/1986, 4714/1994 and 1164/1995 at the City Civil Courts Complex, Secunderabad. If any person found or observed the same, shall be return to me and I shall reward suitably.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
బాక్స్ టెండరు ప్రకటన

GHMC, కాప్రా సర్కిల్-1 యందలి వార్డు నెం.3, చర్లపల్లిలో "యానిమల్ థీమ్ పార్కు యందు చిన్న పిల్లల క్రీడా పరికరాలను ఏర్పాటు చేయుట. 1 నెం.పని కోసం బాక్స్ టెండరు ప్రకటన నెం.GHMC/KC/E/1/22/2022-23, తేదీ: 27.10.2022 క్రింద కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి. వ.నెం.1: ఆహ్వానింపబడుచున్న కొటేషన్లలో పరికరాలతో వివరములతో కూడిన దరఖాస్తులు/ షెడ్యూలు జారీకి ప్రారంభ తేదీ: 28.10.2022న ఉ.10.00గం.లు. (2) పరికరాల వివరములతో కూడిన దరఖాస్తులు/షెడ్యూళ్ల జారీకి ముగింపు తేదీ: 31.10.2022న మ.12.00గం.లు. (3) కొటేషన్ల స్వీకరణకు ప్రారంభ తేదీ: 28.10.2022న మ.12.00గం.లు. (4) కొటేషన్ల స్వీకరణకు ముగింపు తేదీ: 31.10.2022న మ.3.00గం.లు. 31.10.2022 మ.3.00గం.ల తరువాత ఎటువంటి కొటేషన్లు స్వీకరింపబడవు. సంబంధిత అధికారి చిరునామా:ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కాప్రా సర్కిల్-1, GHMC.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కాప్రా సర్కిల్-1, GHMC.

DIPR.No.8342-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.10.2022

**IN THE COURT OF HON'BLE XI ADDL. DISTRICT AND SESSIONS JUDGE; RANGA REDDY DISTRICT: AT: L. B. NAGAR. O.S. No. 381 of 2022.**

Between:-

**Smt PALLERLA VINITHA RANI & ANR ....Plaintiffs**

AND

**Sri. Pisati RAVINDER REDDY & Others ...Defendants.**

To,

**Sri. Devarapalli RAVINDRA BABU, S/o. D. PRASAD RAO,** age 50 years, Occ: Govt. Employee, R/o. H.No.5-9-311/12, Gunfoundry, PAN No.AIMPD9183D. Roasry Convent, Abids, Nampally, Opp: Hyderabad - 500 001. Aadhaar No. 8417 4965 0837.

Please take notice that above O.S. No. 381/2022 is posted on 08-12-2022 for your appearance. Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on 08-12-2022 at 10.30 AM., failing which the matter will be decided in your absence as per law.

"By order of the Court"

**Sd/- PABBA RAMESH, K. VENKATA CHARY K. VIJAYA KUMAR & T.S. SUDHEER KUMAR Advocates,**

Flat No.101, Aditya Mansion, Opp. New Kapra Muncipal Office, Kalanagar, ECIL Post, Hyderabad-500 062.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **PATHLOTH PADMA W/O. DASHARATHA D/O. L.TIKARAM,** aged about 40 years, Occupation: House Wife, R/o. H.No.2-30, Narayanapur Village, Narsapur Mandal, Medak District., has approached the Shriram City Union Finance Ltd., Kukatpally Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **PATHLOTH PADMA W/O. DASHARATHA D/O. L. TIKARAM,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Plot bearing No.50/Part, admeasuring 100.0 Sq.Yds., (out of total land admeasuring 150.0 Sq.Yds), in Sy.No.105, Situated at Suraram Village, Quthbullapur Mandal, Under Quthbullapur GHMC Circle, MedchalMalkajgiri District., and bounded by: NORTH: 30'-0" Wide Road, SOUTH: Plot No.49/ Part, EAST: Plot No.63, WEST: Plot No.50/Part.

**R. VENKATESHWAR RAO Advocate, & Panel Advocate of SHRIRAM CUFL.**

5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72.
**Cell.:9391093566, 8519985749**
Email Id: Venkateshwarraoadv@gmail.com

**IN THE HONOURABLE COURT OF THE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**

**O.S.No. 1641/2020**

**Between:**

**ICICI Bank LIMITED ...Plaintiff**

**AND**

**Kanduru Lakshmikanthaiah ...Defendant**

**To**

**Kanduru Lakshmikanthaiah S/o Kanduru H.No-11-5-175,Flat No-401, Near Vellanki Foods, Bhavani Nagar, Moosapet, Hyderabad ...Defendant**

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **07-11-2022** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

**//BY ORDER OF THE COURT// B. PRAVEEN KUMAR Advocate**

## బిజెపి, టిఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే : నవారు మల్లారెడ్డి



రాహుల్ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న నవారు మల్లారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేననేది రాహుల్ భారత్ జోడో యాత్ర స్పష్టం చేస్తున్నదని మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. దేశ సమైక్యత కోసం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా ఆయన యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ యాత్రలో సుమారు 20 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్‌కు భారత్ జోడో యాత్రలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో ముగిసి తెలంగాణలో సాగుతున్న యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నదని ఆయన తెలిపారు. వృద్ధులు, మహిళలు, యువకులతో పాటు చివరకు బాలలు సైతం రాహుల్‌కు స్వాగతం పలికి యాత్రకు సంఘీభావం తెలుపుతున్నారని ఆయన వివరించారు. భారత్ జోడో యాత్ర బిజెపి, టిఆర్ఎస్‌లలో గుబులు రేకెత్తిస్తున్నదని ఆయన అన్నారు. ఈ యాత్రలో మల్లారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డా. వడ్డేపల్లి కృష్ణకు కొడవటిగంటి పురస్కారం



కృష్ణకు పురస్కారాన్ని అందజేస్తున్న వేణుగోపాల్ తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** సుప్రసిద్ధ సాహితీవేత్త కొడవటిగంటి కుటుంబరావు 114వ జయంతి కార్యక్రమాన్ని ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వ ర్యంలో దిల్‌సుక్‌నగర్‌లోని రెడీ టు సర్వ్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మంగి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కొడవటిగంటి స్మారక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త, సినీ కవి డా.వడ్డేపల్లి కృష్ణకు ప్రదానం చేసారు. అనంతరం ఆనంతరం ఆయన మాట్లాడుతూ కొడవటిగంటి సాహత్యం అనుపమానమని, ఆయన విభిన్న భాషాప్రక్రియలు జాతికి దిక్సూచిగా నిలిచాయన్నారు. ఆయన సంపాదకత్వంలో వచ్చిన అప్పటి చందమామ కథలు ఎంతో ఆదరణ పొందా యని, ఆయనను భూమ్మీద చందమామగా అభివర్ణించే వారన్నారు. ఆయన పేరిట పురస్కారం ప్రముఖ కవి డా.వడ్డేపల్లి కృష్ణకు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆకృతి సుధాకర్, రెడీ టు సర్వ్ సంస్థ అధ్యక్షులు శంకర్, పలువురు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ దశమ వార్షికోత్సవం



కార్పొరేటర్ లచ్చిరెడ్డి సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**వనస్థలిపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి, విశాలాక్షి, మహాగణపతి స్వామి వార్ల ఆలయ దశమ వార్షికోత్సవ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మూర్తి, సభ్యులు చంద్రశేఖర్‌రావు, రాఘవయ్య, కిషన్, కాలనీ సభ్యులు శైలజ, నాగరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేనేతపై జిఎస్టి తొలగిస్తాం : రాహుల్ గాంధీ



రాహుల్ గాంధీ కార్యక్రమంలో పాల్గొన్న పున్నా గణేష్ తదితరులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా దేశంలోని బిజెపి ప్రభుత్వం వివరిస్తున్న తీరు సరైనది కాదని ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ జోడో కార్యక్రమంలో ఎల్బీనగర్కు చెందిన పద్మశాలి సంఘం నాయకులు హాజరై చేనేత సమస్యలపై రాహుల్ గాంధీకి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు స్పందించిన రాహుల్ గాంధీ చేనేత వస్త్రాలపై, చేనేత ముడిసారుకుపై, రంగుల మీద ఉన్న జిఎస్టిని పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చారు. చేనేత వస్త్రాలపై ఐదు శాతం, ముడిసారకు పై ఐదు శాతం, రంగులపై 18 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేనేత పరిశ్రమకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఆయన బోర్డును పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, నాయకులు పున్న రమేష్ నేత, జెల్లా భావన ఋషి, దొర్నాల జనార్ధన్, తడక వెంకటేశం, కోలన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ సమస్యకు ముగింపు పలుకుతాం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

### నాకు కరోనా సోకిందని కాలనీవాసులు అధైర్యపడొద్దని విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ సమస్యకు రెండుమూడు రోజుల్లో ముగింపు పలుకుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాకు కరోనా సోకిందని ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు నాదృష్టికి వచ్చిందని ఎవరు అధైర్య పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నివాసంలో కాలనీవాసులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సమస్యపై 4,5 రోజుల్లో పరిష్కారం రానున్న సమయంలో నాకు కరోనా రావడంతో కాలనీ వాసులు పరిష్కారం వాయిదా పడవచ్చని భావించినట్టు తెలియడంతో కాలనీ ప్రతినిధులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామన్నారు. తనకు 4,5 రోజుల్లో ఆరోగ్యం కుదుటపడుతుందని ఒక వేళ బయటకు రాలేని పరిస్థితి ఉన్నా పరిష్కారం వాయిదా వేసే సమస్యేలేదని మున్సిపల్‌శాఖ మంత్రి కేటిఆర్ సమావేశాన్ని ఏర్పాటుచేసి కావలసిన జీవో ఇచ్చి ముగింపు పలకుతా రని తెలిపారు. ఈ సమావేశంలో ముందస్తు చర్యల్లో భాగంగా వచ్చిన ప్రతిని ధులతో భౌతికదూరం పాటిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల రాజారెడ్డి, చిరంజీవి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, రాఘవేందర్‌రావు, పోగుల రాంబాబు, గుజ్జ జగన్‌మోహన్, బిఎన్‌రెడ్డి,నాగోల్ డివిజన్ కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక పోటీలతో విద్యార్థుల ప్రతిభ వెలికితీయవచ్చు: జ్యోతి తురాగ



విద్యార్థులకు దిశానిర్దేశనం చేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి తురాగ

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** విదా   య వైజ్ఞానిక పోటీల ద్వారా విద్యార్థుల్లో అంతర్లీనంగా ప్రతిభను వెలికి తీయవచ్చని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి తురాగ అన్నారు. నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సైంటియా ఎస్ట్ పొటెన్షియా-నాలెడ్జ్ ఈజ్ పవర్ పేరిట విద్యా వైజ్ఞానిక వారో త్సవాలను నిర్వహించారు. ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ పోటీల సందర్భంగా విద్యార్థులు పలు అంశాలకు సంబం ధించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు. అదే విధంగా విదా యర్థులకు చర్చా వేదికలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతోనే ఈ సైన్స్ పోటీలను నిర్వహించామని అన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు ఇతర అంశాలలో కూడా ప్రోత్సహించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు పనులు పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రావణ్



సీతారాంనగర్‌లో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:** 140 డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభి వృద్ధి చేస్తానని కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో ని సీతారాం నగర్‌లో రూ. 65లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన సంబంధిత అధికారుల, నాయకులతో కలసి పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎటువం టిలోపం జరిగిన సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని కాలనీలో విద్యుత్ స్తంభం వంగి ఉండడంతో ప్రమాదం జరుగుతుందనే ముందు ఆలోచన భావనతో సంబంధిత ఏడికి ఫోన్ చేసి నూతన పోల్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇ దీపక్, రమేష్, ప్రేమ్, రజనీకాంత్, శ్యామల, భారీ, నందు, మురళి, మహేందర్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు వరం సుకన్య సమృద్ధి యోజన పథకం : కార్పొరేటర్ శ్రీవాణి



సుకన్య సమృద్ధి యోజన పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** నిరుపేదలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఒక వరంలాంటిదని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ వార్డు కార్యాలయంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ సూపరిటెండెంట్ శర్మతో కలిసి పలువురికి పాసు పుస్తకాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ పథకం వర్తిస్తుందని, ప్రతి నెలా రూ.వెయ్యి చెల్లిస్తే 21 సంవత్సరాల్లోగా రూ.5లక్షలు అందజేస్తారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట పోస్టాఫీస్ మేనేజర్ సుభాష్‌నాయక్, పుష్పరాజ్‌సింగ్, మనీ, జనార్దన్, రామకృష్ణ, సురేష్, రవి, సత్తయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బలాల



విద్యుత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మలక్‌పేటనియోజకవర్గంలో సత్వరమే విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ శాఖకు సంబంధించిన పనులను వెంటనే పూర్తిచేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు.అస్మాన్‌ఘడ్ విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అజంపుర డివిజన్ ఫర్హత్‌నగర్‌లో సబ్ స్టేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్థంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్థంభాలను ఏర్పాటు చేయా లన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయిని పెంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ హనుమంతరెడ్డి, ఎడిఇలు రాజేంద్రరెడ్డి, పాండ్యానాయక్, ఇమ్రాన్‌ఖాన్, అజ్మీరాకైలాష్, ఎఇ వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, కార్పొరేటర్ సాలం ఉషహిద్, నాయకులు సైఫుద్దీన్ షఫీ, అబ్రార్, శ్రీనివాస్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఇంటింటి ప్రచారంలో భాస్కర్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చండూరు మండలం దోనిపాముల, నేర్మట్ట గ్రామంలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ చండూర్ క్లస్టర్ ఇంఛార్జిలు, మహేశ్వరంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బాన్సువాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాసుల బాలరాజు శుక్రవారం ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, భిక్షమయ్యగౌడ్, ఢిల్లీ కృష్ణయ్య, సుధరక్, వేణు, సంజీవ, లింగస్వామీ, మినయ్య, మహిందర్, సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

## వాచ్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలని గోడ పత్రిక ఆవిష్కరణ : సిఐటియు



వాచ్‌మెన్‌ల సమస్యలపై రూపొందించిన పోస్టర్ విడుదల చేస్తున్న సిఐటియు నేత జె.వెంకన్న తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ప్రైవేటు సెక్యూరిటిగార్డులు, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 31న చేపట్టిన చలో లేబర్ ఆఫీసు ముట్టడి జయప్రదం చేయాలని సిఐటియు ఉప్పల్ కార్యదర్శి జె.వెంకన్న పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ సిఐటియు కార్యాలయంలో వాచ్‌మెన్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టర్ ప్రద ర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జె.వెంకన్న మాట్లా డుతూ ప్రైవేటు సెక్యూరిటిగార్డులు, వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించడం తో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వాచ్‌మెన్‌ల జీతాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి జె.వెంకన్న, నాయకులు జోసెఫ్, జిల్లా కార్యదర్శి జె.ఉపేందర్, యాకయ్య, శంకరయ్య, సంపత్, భాస్కర్, ప్రవీణ్, సురేష్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చొరవతో తుర్కయంజాల్ ప్రధాన రహదారికి మోక్షం



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

**తుర్కయంజాల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తుర్కయంజాల్ విలేజ్ ప్రధాన రహదారికి మోక్షం లభించింది. త్వరలోనే రహదారి విస్తరణ, మరమ్మతు పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రోడ్డు కోసం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు కేసులను క్లియర్ చేయించి, రోడ్డు నిర్మాణం పనులకోసం నూతన టెండర్లను పిలిచారు. వారం రోజుల్లో పనులు ప్రారంభం కానున్నా యని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని తుర్కయంజాల్ తెరాస నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవుల దశరథ, నాయకులు గుండా ధనరాజ్, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి బాబయ్య, బొడ్డు శ్రీను, గుండా నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో టిఆర్ఎస్ బండారం బయటపడింది : పవన్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో టిఆర్ఎస్ పార్టీ అసలు బండారం బయటపడిందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శుక్రవారం యాదాద్రికి తరలివెళ్లగా ఆయన వెంట కార్పొరేట ర్ వెళ్లారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలు గా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం మరోసారి ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బట్టబయలు అయిందన్నారు. మునుగోడు ఉపఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందని జీర్ణించుకోలేని టిఆర్ఎస్ పార్టీ బిజెపిపై అపవాదు మోపే ప్రయత్నం చేయగా అది బెడిసి కొట్టిందన్నారు.

## ఘనంగా శ్రీ కరిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు



ఆలయంలో పవిత్రోత్సవం నిర్వహిస్తున్న పండితులు

**ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ కరిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27 నుంచి 30వ తేది వరకు ఆల యంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటి నేతలు తెలిపా రు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఆలయంలో పూజలు, హోమాలు నిర్వ హిస్తున్నామని, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నా రని తెలిపారు. ప్రతి ఏటా ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులకు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు తరలివచ్చి పూజలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన దేవస్థానం బోర్డు మెంబర్ మల్లేష్‌కు నాయకుల సన్మానం



మల్లేష్‌ను సన్మానిస్తున్న కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్, బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఇటీల కొమురవెల్లి మల్లన దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన నాచారంకు చెందిన ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్‌ను స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. రవీంద్రనగర్‌లో మల్లేష్‌కు అభినందన సభను ఏర్పాటు చేసి బోర్డు మెంబర్ మల్లేష్ యాదవ్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, సంపత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రామచందర్, తుంగ తిరుపతి, రవీందర్‌రెడ్డి, అశ్వర్థామ రెడ్డి, మారమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు : షఫీ



రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సైపుద్దీన్ షఫీ తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లో వేగవంతం గా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డివిజన్ ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ పేర్కొన్నారు.డివిజన్‌లోని వాహెద్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివర కు పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలను చేపడుతున్నట్లు తెలిపా రు. డివిజన్‌లో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నిత్యం వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్రలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి..

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:** నేరెడ్‌మెట్‌డివిజన్ పరిధిలోని యాప్రాల్ భగత్‌సింగ్ నగర్‌లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను నాణ్యమైన వస్తువులను వినియోగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సంబంధిత కాంటాక్టర్‌కు తెలిపారు. ఎటువంటి లోపం జరిగినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సృజన, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ నాయక్, నాయకులు కరమ్‌చందర్, మహేష్, రమేష్, మోహన్, సోను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ఆసరాగా ప్రమాద భీమా



సుమలతకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఆపద సమయంలో ప్రమాద బీమా వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలుస్తూనే ఎమ్మెల్సీ బొగారం దయా నంద్‌గుప్తా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రవీణ్‌రావు కుటుంబానికి గాయత్రీ నిర్భయ సేవింగ్ ద్వారా వచ్చిన లక్ష రూపాయల చెక్కును మృతుడి భార్య సుమలతకు శుక్రవారం ఎమ్మెల్సీ దయానంద గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద బీమా చేయ డంవల్ల ఆపద సమయంలో వారి కుటుంబానికి కాస్త వెసులుబాటు ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరు రాజన్న, బొగ్గారావు శరత్‌చంద్ర, బొగ్గారపు వరుణ్‌చంద్ర పాల్గొన్నారు.